**STATE CONTROL ROOM**
**DIRECTOR OFHEALTH AND FAMILY WELFARE**
**ANDHRA PRADESH**
**Email:** controlroom.dhap@gmail.com

## పత్రికా ప్రకటన నెం.43

తేదీ : 10/03/2020 (8 AM)

ఇటీవల చైనాలో ప్రారంభమై 105 దేశాలను ప్రభావితం చేస్తున్న కరోనా వైరస్ డిసీజ్ (COVID-19) ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ప్రాంతీయ మరియు ప్రపంచ స్థాయిలో ప్రమాద అంచనాను అత్యున్నత స్థాయిగా వర్గీకరించింది.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ COVID-19 పై పరీవీక్షణ, నివారణ మరియు నియంత్రణ చర్యలను బలోపేతం చేశాం. ఈ రోజువరకు, COVID-19 ప్రభావిత దేశాల నుండి వచ్చిన 466 మంది ప్రయాణికులను పరిశీలనలో ఉంచాం. వీరిలో 234 మంది ఇంటిలోనే వైద్య పరిశీలనలో ఉన్నారు, మరియు 226 మంది 28 రోజుల పరిశీలన కాలాన్ని పూర్తి చేసుకున్నారు. 6 మంది ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు 36 మంది నుండి శాంపుల్ లను సేకరించి ల్యాబ్ కు పంపించగా, 34 శాంపుల్లు **Negative** గా నిర్ధారణ అయ్యాయి. 2 శాంపుల్ లకు ఫలితం రావాల్సి ఉంది.

24x7 కంట్రోల్ రూమ్ రాష్ట్రస్థాయి మరియు అన్ని జిల్లాలలో ఏర్పాటు చేశాం. ప్రతి జిల్లాలోని బోధన మరియు జిల్లా ఆసుపత్రులలో ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేశాం.

104 హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా కరోన వైరస్ కు సంబంధించిన ఆరోగ్య సలహాలను పొందవచ్చు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను COVID-19 నియంత్రణ మరియు పర్యవేక్షణ చర్యలపై జిల్లా నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

డ్రగ్ కంట్రోల్ అథారిటీ 9 షాపులలో ఫేస్ మాస్క్ అధిక ధరకు అమ్ముతున్నట్టు గమనించి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరిగింది.

రాష్ట్రంలో మందులకు గాని ఫేస్ మాస్క్ లకు గాని ఎటువంటి కొరత లేదు.

జిల్లా మరియు ఆసుపత్రుల RRT సభ్యులకు COVID-19 అనుమానిత కేసుల నిర్వహణ, నియంత్రణ కొరకు చేపట్టవలసిన చర్యలపై రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

అన్ని లైన్ డిపార్టుమెంట్ నోడల్ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.

**సాధారణ ప్రజలకు సలహాలు:**

- కరోనా వైరస్ డిసీజ్ వ్యాప్తి నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య సలహాలకు కట్టుబడి ఉండాలి.
- తుమ్ము / దగ్గు వచ్చినప్పుడు రుమాలు / టిష్యూ పేపర్ లేదా మోచేయిని ఉపయోగించి ముక్కు మరియు నోటిని కప్పుకోవడం ద్వారా జాగ్రత్త వహించాలి. సబ్బు మరియు నీటితో తరచుగా చేతులను కడుక్కోవాలి.

**విదేశాలనుంచి వచ్చిన ప్రయాణీకులకు విజ్ఞప్తి**

- కరోనా వైరస్ డిసీజ్ ప్రభావిత దేశాల నుండి వచ్చిన వారికి రోగలక్షణాలు ఉన్నా, లేకపోయినా, భారతదేశానికి వచ్చిన రోజు నుండి 28 రోజులు ఖచ్చితంగా ఇంటిలోనే వైద్య పరిశీలనలో ఉండాలి.
- ఇతర కుటుంబసభ్యులతో కలువరాదు. సందర్శకులను అనుమతించరాదు. బహిరంగ ప్రదేశములలో సంచరించరాదు.
- జలుబు, దగ్గు, జ్వరము, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వగైరా రోగలక్షణాలు కనపడితే, వెంటనే ఒక మాస్క్ ధరించి, ఉచిత 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకొని దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరటం లేదా 24X7 కంట్రోల్ రూమ్ 0866-2410978 కి ఫోన్ చేయాలి.

| District | Number identified for observation | Number under home isolation as on today | Number completed 28 days observation | Number hospitalised as on date | Number hospitalised within last 12 hours | Number of samples sent | Result |
|---|---|---|---|---|---|---|---|
| Srikakulam | 28 | 21 | 7 | 0 | 0 | | |
| Vizianagaram | 16 | 5 | 11 | 0 | 0 | | |
| Visakhapatnam | 115 | 36 | 78 | 1 | 0 | 1 | Negative |
| East Godavari | 38 | 15 | 23 | 0 | 0 | | |
| West Godavari | 53 | 30 | 22 | 1 | 0 | 1 | Negative |
| Krishna | 44 | 30 | 13 | 1 | 0 | 1 | Awaiting |
| Guntur | 27 | 13 | 13 | 1 | 0 | 1 | Negative |
| Prakasam | 12 | 2 | 10 | 0 | 0 | | |
| SPSR Nellore | 17 | 12 | 4 | 1 | 1 | 1 | Awaiting |
| Chittoor | 53 | 30 | 22 | 1 | 0 | 1 | Negative |
| YSR Kadapa | 17 | 13 | 4 | 0 | 0 | | |
| Anantapur | 30 | 19 | 11 | 0 | 0 | | |
| Kurnool | 16 | 8 | 8 | 0 | 0 | | |
| Total | 466 | 234 | 226 | 6 | 1 | 6 | Awaiting-2 |

**District Control rooms:**

| District | Contact Number |
|---|---|
| Srikakulam | 6300073203 |
| Vizianagaram | 08922-227950 / 9494914971 |
| Visakhapatnam | 9666556597 |
| East Godavari | 8841361763 |
| West Godavari | 08812-222376 |
| Krishna | 9491058200 |
| Guntur | 0863-2271492 |
| Prakasam | 9381470327 |
| SPSR Nellore | 9618232115 |
| Chittoor | 9849902379 |
| YSR Kadapa | 08562-245259 |
| Anantapur | 08554-277434 |
| Kurnool | 9441300005 |

**State Nodal Officer**